

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 23, ఏప్రిల్ 2025 పేజీలు - 8


# భూ భారతి చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో మ్యుటేషన్లు చేసుకోవాలి



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**


మంగళవారం మంత్రి హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూ భారతి చట్టం పై జిల్లాలలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులపై జిల్లా కలెక్టర్ల అభిప్రాయాన్ని మంత్రి కోరిన సందర్భంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన పరిశీలనలను మంత్రికి వివరిస్తూ నల్గొండ జిల్లాలో మొత్తం 33 మండలాలకు గాను, ఇప్పటివరకు 11 మండలాలలో భూ భారతిపై అవగాహన సదస్సులు పూర్తి చేయడం జరిగిందని, ఆయా మండలాలలో సదస్సుల నిర్వహణ సందర్భంగా, ప్రత్యేకించి దేవరకొండ, నాగార్జున సాగర్ వంటి నియోజకవర్గాలలో డి.ఫామ్ పట్టాలు, ఆన్‌సైన్డ్ ఖాతాలు, మ్యుటేషన్లకు సంబంధించి సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ విషయాలన్నింటిపై త్వరలోనే పైలెట్ ప్రాజెక్టు జిల్లాల కలెక్టర్లతో నిర్వహించే సమావేశంలో సమీక్షించి తగు చర్య తీసుకుంటామని మంత్రి తెలిపారు. తక్కిన జిల్లాలలో ఎంపిక చేసిన పైలెట్ మండలాలలో చేపట్టే భూ భారతి చట్టం అమలుపై రెండు రోజులపాటు హైదరాబాదులో వర్క్ షాప్ నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించిన అనంతరం వర్క్ షాపు వివరాలు తెలియజేయడం జరుగుతుందని, ఈలోగా పైలెట్ మండలాల నుండి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్లను వర్క్ షాప్‌కు పంపించేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో డిఫామ్ పట్టాలకు సంబంధించి ఒరిజినల్‌గా ఉన్న భూమి, పట్టాలు ఇచ్చిన భూమి, తదితర పూర్తి వివరాలను తయారు చేయాలని తెలిపారు. భూభారతి అవగాహన సదస్సుల అనంతరం పైలెట్ మండలాలతో పాటు, తక్కిన మండలాలలో సైతం భూ భారతి చట్టం అమలుకు సంబంధించి మిగతా 2లో




# పదవీవిరమణ పొందిన హోమ్ గార్డ్‌ని ఘనంగా సన్మానించిన ఎస్పి

**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లా పోలీస్ శాఖలో నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో హోమ్ గార్డ్‌గా పనిచేస్తూ నేడు పదవి విరమణ పొందుతున్న ఆర్.వెంకటేశ్వర్లును జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో హోమ్ గార్డ్‌గా 33 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీరు పోలీస్ శాఖలో అందించిన సేవలు అనుభవాలు చాలా అవసరం ఉంటాయని అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులు వివరాలు తెలుసుకుని పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, హోమ్ గార్డ్ ఆర్.ఐ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్.ఐ సంతోష్, ఆర్.యస్.ఐ శ్రావణి హోమ్ గార్డ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

23-04-2025 బుధవారం

# విద్యార్థిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన బైరెడ్డి నర్సిరెడ్డి కుమారుడు ధనుష్‌రెడ్డి నల్లగొండ జిల్లాలోని అరవింద్ పబ్లిక్ స్కూల్లో ఐదవ తరగతి చదువుతూ నల్లగొండ జిల్లా తరఫున శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఫిజిక్స్ ఒలంపియాడ్ విభాగంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఫిజిక్స్ సబ్జెక్టులో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ నాయకులు ధనుష్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, పొన్నాల వెంకటేశ్వర్లు, దర్శనాల అంజయ్య, చిప్పలపల్లి మహేంద్రనాథ్, పూలపెల్లి జనార్ధన్‌రెడ్డి, దాసరి బాలరాజ్, గజ్జెల్లి రవి, పూజారి సైదులు, మందుల కిరణ్, పయ్యావుల రమేష్, గూడపు నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### భూ భారతి చట్టం పై నిర్వహిస్తున్న

# అవగాహన సదస్సులో మ్యుటేషన్లు చేసుకోవాలి

*(మొదటిపేజీ తరువాయి)*

నిర్వహించే వర్క్ షాపు అవసరాన్ని ఆయన జిల్లా కలెక్టర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 30 నాటికి పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, ఈ 4 పైలెట్ మండలాల అనుభవంతో భూ భారతి చట్టాన్ని ఇంకా పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని అమలు చేసే బాధ్యత పూర్తిగా అధికారులపై ఉందని, అందువల్ల అధికారులు చట్టం పట్ల పూర్తిగా లోతుకు వెళ్లి అధ్యయనం చేసి రైతులకు మేలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల సమీక్ష సందర్భంగా మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ప్రతి 200 ఇండ్లకు ఒక గెజిటెడ్ అధికారి నియామకం, నియోజకవర్గాల వారిగా ఇన్చార్జి అధికారుల నియామకం, ఆయా గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తూ ఇన్చార్జి మంత్రి ఆమోదంతో జాబితాల తయారీ, తదితర విషయాలపై ఆయన సమీక్షించారు. సాధ్యమైనంత త్వరగా ఇండ్ల కేటాయింపులు చేసి ఇన్చార్జి మంత్రి ఆమోదంతో జాబితాలను పంపించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పనులకు రెవెన్యూ, తాగునీటి సరఫరా శాఖల సిబ్బంది సేవలను తీసుకోవద్దని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పరిశీలన పూర్తి నాణ్యతగా ఉండాలని, జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను అందుబాటులో ఉంచాలని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా ఐదు లక్షల రూపాయలను ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్న విషయాన్ని లబ్ధిదారులకు, ప్రజలకు తెలియజేయాలని, ఇదే విషయమై ప్రతి మండలంలో ఒక నమూనా ఇంటిని కట్టించడం జరిగిందని, అవసరమైతే ఆ నమూనా ఇండ్లను చూపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు . పట్టణ ప్రాంత లబ్ధిదారులు పట్టణాలకు 5,6 కిలోమీటర్ల దూరంలో ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తే వెళ్లేందుకు సుముకత చూపకపోవడం వల్ల పట్టణ ప్రాంతంలోని మురికివాడల్లో కనీసం 500 ఇండ్లు ఒకే చోట నిర్మించే విధంగా జిల్లా అధికారులు గుర్తించాలని, ప్రత్యేకంగా పూర్వపు ఉమ్మడి జిల్లా కేంద్రాలలో మూడు అంతస్తుల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మే 5 లోగా ఇదివరకే నిర్దేశించిన ప్రక్రియ మొత్తం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని కూడా వెంటనే చేపట్టాలని, వర్షాకాలం ప్రారంభమవుతే లబ్ధిదారులు ఇబ్బంది పడతారని తెలిపారు. నిర్దేశించిన సమయంలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి తక్షణమే నిధులు విడుదల చేయడం జరుగుతుందని, ప్రతి శనివారం సంబంధిత జిల్లా కలెక్టర్లు వివరాలను అప్లోడ్ చేస్తే ప్రతి సోమవారం గృహ నిర్మాణ శాఖ సెక్రెటరీ ద్వారా నిధులను విడుదల చేయడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి ఆయా అంశాలపై సూచనలు చేశారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, రెండవ యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# ధర్మశాల కమిటీ చైర్మన్‌గా మంచికంటి కృష్ణమూర్తి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని ధర్మశాల కమిటీని భువనగిరి శాసనసభ్యులు నియమించారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా మంచికంటి కృష్ణ మూర్తిని నియమించారు. కమిటీ సభ్యులుగా బేలీదే ఆనంద్, జాలూరు కృష్ణ మూర్తి కుకడపు సంతోష్ కుమార్, రంగా పద్మావతిలను నియమిస్తూ ఉత్తరుల జారీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ధర్మ శాల అభివృద్ధికి కృషి చేయాలి అని తెలిపారు. కమిటీ సభ్యులు శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాల చైర్మన్ అవేస్ చిస్తీ, భువనగిరి కాంగ్రెస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్, పిట్టల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ లెనిన్ 155వ జయంతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కమ్యూనిస్టు యోధుడు, కార్మిక వర్గ రాజ్య స్థాపకుడు కామ్రేడ్ లెనిన్ అని, ఆయన జయంతి రోజే ఈ దేశంలో సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భవించిందని పట్టణ ప్రగతిశీల యువజన సంఘం కార్యదర్శి పగడాల శివ, మండల నాయకులు గోరుగంటి ముత్యాలు అన్నారు. మంగళ వారము భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దంతూరు గ్రామంలో కామ్రేడ్ లెనిన్ జయంతి, సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20వ శతాబ్దంలో వచ్చిన పెద్ద మార్పు రష్యా విప్లవమని, అందులో ప్రధాన పాత్రధారి లెనిన్ అని, 1917లో జరిగిన అక్టోబర్ విప్లవం ప్రధాన నాయకుడు రష్యన్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ లేదా 'బోల్షివిస్ట్ రష్యా' దేశానికి మొదటి అధినేతగా సేవలందించిన వారు, రష్యా కార్మిక రంగాన్ని ఏకం చేసి, పట్టణ ప్రాంత ప్రజలను కదిలించాడనీ, ఆయన జయంతి రోజే భారత దేశంలో సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావం జరిగిందని, రివిజనిజంతో తెగదెంపులు చేసుకొని ప్రతిఘటన పోరాట వెలుగులో ఈ దేశ విప్లవోద్యమాన్ని కొత్త పుంతలు తొక్కిందని, ఈ దేశంలో దోపిడీ, పీడన పోయినప్పుడే ఈ ప్రజలకు అసలైన స్వేచ్ఛ దొరికినప్పుడే భారత దేశానికి స్వాతంత్ర్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోతగళ్ల నర్సింహులు, పాక లింగస్వామి, కొత్త యాదయ్య., గంగదారి అంజయ్య, డాక్టర్ సైదులు,సిద్ధగోని మల్లయ్య, కొత్త సత్తయ్య, పగడాల సతీష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

### స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో

# శిక్షణ కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి

### చైర్మన్ ఎన్.కిషోర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ యువతకు వివిధ కోర్సులకు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు సంస్థ చైర్మన్ ఎన్ కిషోర్ రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. కోర్సు వివరాలు ఎకౌంట్ అసిస్టెంట్ (ట్యాలీ)కోర్సుకు గాను 3 1/2నెలల కాలపరిమితి, విద్యార్హత బీకాం పాస్, కంప్యూటర్ హార్డ్ వేర్ అసిస్టెంట్ కోర్సుకు గాను 3 1/2నెలలు కాలపరిమితి, విద్యారత ఇంటర్మీడియట్ పాస్, ఆటోమొబైల్ 2 వీలర్ సర్వీస్ కోర్సుకు గాను 3 1/2 నెలల కాలపరిమితి, విద్యార్హత పదవ తరగతి పాస్ అయి ఉండా లని అర్హత గల 18 నుండి 30 వయసు గల గ్రామీణ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సెట్, 2 పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో మే 5న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని వారు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 9133908000, 9133908111, 9133908222, 9948466111లను సంప్రదించాలని తెలిపారు.

# రజక సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేరాల ప్రకాష్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రజక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పోచంపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు చేరాల ప్రకాష్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి మంగళ వారం నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను అప్పగించినందుకుగాను రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చేరాల ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రజకుల ఐక్యతను కాపాడుతూ వారి సంక్షేమ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించేందుకు గాను నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం లాంటిది

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : భూభారతి చట్టం రైతులకు చుట్టం లాంటిదని ఈ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో సత్యా గార్డెన్ లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ధరణిలో పరిష్కరించలేని సమస్యలు ఉన్నాయని. కలెక్టర్ లేదా కోర్టు ద్వారా పరిష్కరించే విధంగా ఉండేదని అన్నారు. ఇప్పుడు భూభారతి చట్టంతో అధికార వికేంద్రీకరణ జరుగుతుందని తద్వారా సమస్యను బట్టి తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కానున్నట్టు తెలిపారు. 2014కు ముందు సాదా కాగితం, బాండ్ పేపర్ పై ,భూమిని కొనుగోలు చేసి 12 సంవత్సరాలుగా సాగు చేస్తున్నవారు. దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పట్టాదారు పాస్ పుస్తకంలో అప్డేట్ చేస్తామన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 31న అన్ని గ్రామాల్లో భూభారతి సభలు నిర్వహించి రైతులందరికీ వన్‌బి అందజేస్తామన్నారు. భూభారతి అవగాహన సదస్సులో కొంతమంది మహిళా రైతులు భూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా గ్రామాలలో భూ భారతి సదస్సులలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో వేణు మాధవరావు, పెన్ పహాడ్ తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్,, ఎంపీడీవో జన్జనాల వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ నాయక్, ఏపిఎం అజయ్ నాయక్, ఏపీఓ రవి, పెన్‌పహాడ్ ఎస్ఐ కస్తాల గోపికృష్ణ,, సూర్యాపేట తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు ,వివిధ గ్రామాల ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.





## జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్లను వెంటనే ఇవ్వాలని

# మంత్రికి, ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు వినతి పత్రం





వలిగొండ, మేజర్‌న్యూస్ : జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన ఇండ్ల స్థలాల పట్టాలకు భూమి కేటాయించి వెంటనే ఇవ్వాలని మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన భూ భారతి చట్టం కార్యక్రమానికి విచ్చేసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు అనంతరం మంత్రి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక అధికారులతో మాట్లాడి ఇస్తామని తెలిపారు. వారికి జర్నలిస్ట్ యూనియన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్ మండల అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి, యూనియన్ సభ్యులు పల్సం మైసయ్య, శివనాథుల రమేష్, సత్యనారాయణ రెడ్డి, నాగెల్లి వలి, గోదా అచ్చయ్య, బొడిగే మధు, పల్సం బాలరాజు, పాలోజు రాజయ్య, ఎండి షాపోద్దీన్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని అర్హులైన పేదలకు భూములు పంపిణీ చేయాలి

## – అర్హులైన జర్నలిస్టులకి ఇంటి నివాస స్థలాలు ఇవ్వాలి

## – సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు సుద్దాల సాయికుమార్

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ భూములను, మత్స్యగిరిబీగుట్ట చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి హద్దులను నియమించి అర్హులైన భూమిలేని పేద కుటుంబాలకు పంపిణీ చేయాలని అన్నారు. సర్వే నెంబర్ 409 లో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి నివాస స్థలాలు ఇవ్వాలని కోరారు. వెంటనే యుద్ధ ప్రతిపాదన మూసీ నది ప్రక్షాళన చేసి మూసి పరిహారిక ప్రాంత ప్రజలకు సాగునీటి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సల్వాద్రి రవీందర్, బోడిగే సుదర్శన్, మచ్చ లక్ష్మీనారాయణ, పారుపల్లి నరసింహ, సోప్పరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

## – మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి



చిట్యాల, మేజర్‌న్యూస్ : అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో సోమవారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్రా వినోద మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, లబ్ధిదారులకు వివిధ రకాల పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. పౌష్టికాహారం అందించడం వల్ల పుట్టిన బిడ్డ భవిష్యత్తుకు అది పునాది అవుతుందని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లు బూరుగు అరుణ, ఇందిరలు మాట్లాడుతూ గర్భిణీగా నమోదైనప్పటినుండి ప్రసవించిన తర్వాత బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేంతవరకు తల్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి,హెల్త్ అసిస్టెంట్ నాగరాణి గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేష్, డాక్టర్ భవాని, ఆశా వర్కర్ రజిత, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో నేరడ విద్యార్థినుల ఉత్తమ ప్రతిభ






కందగట్ల కీర్తన

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన మిర్యాల జనార్ధన్ – లలితల కుమార్తె మిర్యాల శ్రీనిది సోమవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 1000 మార్కులకు గాను 992 మార్కులు, కందగట్ల గణేష్– వాణిల కుమార్తె కందగట్ల కీర్తన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 470 మార్కులకు గాను 459 మార్కులు సాధించించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. శ్రీనిధి పదవ తరగతి నేరడ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఆమెకు హైదరాబాదులోని శ్రీ మేధా విద్యాసంస్థలో ఉచితంగా ఇంటర్మీడియట్ అందించారు. కీర్తన ఇంటర్ ప్రథమ సంవత్సరం సూర్యాపేటలోని శ్లోకా జూనియర్ కళాశాలలో చదివారు. ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ ఘనపరిచినందుకు తల్లిదండ్రులు, పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# చిట్యాలలో వరుస బైక్‌ల చోరి

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో రెండు బైకులు చోరీకి గురి అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి శివ అనే యువకుడు చిట్యాల జాతీయ రహదారిపై పక్కన సిరి వైన్స్‌లో మద్యం కొనుగోలు చేసి తిరిగి వచ్చేలోపు టీఎస్ 05 ఎఫ్ జి 8061 బైకు చోరీకి గురైంది. మంగళవారం మధ్యాహ్నం షానూర్ అనే యువకుడు భువనగిరి రోడ్డు నుండి వచ్చి కనకదుర్గ గుడి దగ్గర ఉన్న బాలాజీ స్వీట్ షాప్ వద్ద టి యెస్ 07 హెచ్ క్యూ 5681 నంబర్ గల బైక్ పార్క్ చేసి తన పని కొరకు కాలినడకన రోడ్డు దాటి వెళ్లి వచ్చాడు. వచ్చిన తర్వాత తనబైక్ కనపడకపోవడంతో ఆందోళన గురయ్యాడు. అనంతరం పక్కన ఉన్న పక్కనే ఉన్న బాలాజీ స్వీట్ షాప్ సీసీ కెమెరాలు పరిశీలించగా ఆ బైక్‌ను ఎవరో అపరిచిత వ్యక్తులు తీసుకువెళ్లినట్టుగా గుర్తించారు దీని ఆధారంగా చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితులు షానూర్, శివ ఇరువురు ఫిర్యాదు చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

## ధాన్యం ఎగుమతులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పెన్ పహాడ్ మండల కేంద్రం లోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అనాజిపురం ఐకెపి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కాంటాలలో, ధాన్యం ఎగుమతులలో, రైతులను ఇబ్బంది పెట్టకుండా వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. కాంటాలలో ఎటువంటి తేడాలు వేసిన, రికార్డులు సక్రమంగా లేకపోయినా, ఎటువంటి అక్రమాల పాటుపడిన, చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాంబాబు, రెవెన్యూ డివిజనల్ అధికారి వేణు మాధవరావు, మండల రెవెన్యూ అధికారి ధారావత్ లాలు నాయక్, మండల అభివృద్ధి అధికారి జన్జనాల వెంకటేశ్వరరావు ఏ, పిఎం అజయ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి భానోత్ అనిల్ కుమార్ నాయక్, ఏపిఓ రవి, ఎస్సై కస్తాల గోపికృష్ణ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కూడలి గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు బానోత్ బద్రు ఆధ్వర్యంలో బానోత్ వీర, బానోత్ రమేష్, హలవత్ నెహ్రు, దరవట్ రాము, దరావత్ భరత్ మరియు ఇతరులు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులు అయ్యి మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికీ కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్,మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్,గ్రామ నాయకులు వేదం హరి ప్రసాద్, ఉసిరికాపల్లి రవి, కట్టొజు మధు , గంగారాబోయిన బాలకృష్ణ, తాళ్లపల్లి మధు, పాల్గొన్నారు.

# లారీ క్యాబిన్లో మంటలు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని మునగాల బరాకది గూడెం మధ్యలో గ్రానైట్ తీసుకుపోయే లారీ క్యాబిన్లో ఎగిసి పడిన మంటలు మంగళ వారం రాత్రి సమయంలో చోటు చేసుకున్నది. ఈ మేరకు జాతీయ రహదారిపై కిలోమీటర్ మేరకు అంతరాయం జరిగింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

సూర్య



# స్వర్ణగిరిలో పుష్ప మాలలతో "తోమాల సేవ"



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతి రోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన

# ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు





**గుండాల అనూశ్రీ**
**468 / 470**



**కంచర్ల ఉజ్వల**
**994 / 1000**



**వెలెంపాలెం మీనాక్షి**
**995 / 1000**

నల్గొండ, మేజర్‌న్యూస్ : మంగళవారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నల్గొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరినీ కళాశాల చైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు ఎ.నరేందర్ బాబు, ఎన్.శశిధర్ రావు, చందాశ్రీనివాస్, పైళ్ళ రమేష్ రెడ్డి అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.



# నందనం గ్రామంలో "పోషణ పక్షం"

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి ప్రాజెక్టు ఐసిడిఎస్ నందనం సెక్టార్ లెవల్ లో నందనం గ్రామంలో " పోషణ పక్షం " సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి సిడిపిఓ శైలజతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవచ్చో వివరించినారు. మరి ముఖ్యంగా గర్భని స్త్రీలు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రంలో తయారుచేసిన ప్రభుత్వం అందిస్తున్న పోషకాలతో నిండిన భోజన ఆహారాన్ని భుజించాలని, అంగన్వాడి టీచర్లు, ప్రతి గర్భిణీ స్త్రీ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించినారు. అనంతరం గర్భని స్త్రీలను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడి టీచర్లందరూ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరిక

మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కూడలి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు బానోత్ బద్రు ఆధ్వర్యంలో బానోత్ వీర, బానోత్ రమేష్, హలవత్ నెహ్రు, దరవట్ రాము, దరావత్ భరత్ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులు అయ్యి మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికీ కాంగ్రెస్ కోసం కృషి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్, మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్, గ్రామ నాయకులు వేదం హరి ప్రసాద్, ఉసిరికాపల్లి రవి, కట్టొజు మధు, గంగారాబోయిన బాలకృష్ణ, తాళ్లపల్లి మధు, పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం పేద ప్రజలకు చుట్టం లాంటిది

**- రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి**

**- భూ భారతి చట్టం యొక్క నియమాలను వివరించిన జిల్లా కలెక్టర్**

**- పేద ప్రజల రైతులకు అండగా భూ భారతి చట్టం ఎమ్మెల్యే కుంభం**





వలిగొండ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పేద ప్రజలకు చుట్టం లాంటిదని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి రైతులను పేద ప్రజలను ఎంతోమందిని ఇబ్బందులకు గురి చేసిందని అలా జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని బంగాళాఖాతంలో కలిపి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు పేద ప్రజలకు అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రభుత్వం ప్రత్యేకంగా కొన్ని రోజులపాటు సంబంధిత అధికారులతో చర్చించి అందరి ఆలోచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని మంత్రి తెలిపారు రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క రైతు పేద ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా నేరుగా మీ వద్దకు అధికారులు వచ్చి మీ సమస్యలను పరిష్కరిస్తారని అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పేరుతో వందల ఎకరాల భూమిని స్వాహా చేసిందని ఒక నలుగురు మాత్రమే ఆ ధరణిని ఏర్పాటు చేసి ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని తుంగలో తొక్కి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రైతులకు రైతు రుణమాఫీ చేసిందని భూ భారతి చట్టాన్ని పేద ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు అంతేకాకుండా గతంలో ధరణి తో గొడవలు జరిగి హత్యలు జరిగిన సంఘటనలు కూడా జరిగాయని ఈ ధరణిని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందాన్ని చూడాలి అనే లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వ దెయ్యం అని అన్నారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి అందరికీ సమానత్వం కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పేద ప్రజలకు అండ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ తీసుకురావాలని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన ధరణి వల్ల పేద ప్రజలకు రైతులకు మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని ఈరోజు ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్మించుకున్నారని అన్నారు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పేద ప్రజలకు రైతులకు పండుగలాగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ప్రతి పేద ప్రజల కుటుంబాల లో ఆనందాన్ని నింపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో భూ భారతి చట్టాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఎవరు ఎలాంటి ఆందోళనలు చెందకుండా తమ యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ భారతి చట్టంపై రైతులకు పేద ప్రజలకు అధికారులకు ప్రతి ఒక్కరికి భూ భారతి చట్టం యొక్క నిబంధనలను క్షుణ్ణంగా వివరించారు. అంతేకాకుండా ప్రజలు రైతులు భూ సమస్యలపై ఎలాంటి ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా మీ గ్రామాలలోనే భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహిస్తారని అధికారులు మీ వద్దకే వచ్చి మీ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తారని మీరు ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ సీష్టి అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆర్డీవో శేఖర్ రెడ్డి స్థానిక తాసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో జితేందర్ రెడ్డి వివిధ మండలాల మార్కెట్ చైర్మన్లు సింగిల్ విండో చైర్మన్లు మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ నాయకులు బత్తిని లింగయ్య గరిసె రవి బత్తిని సహదేవ్ బోళ్ల శ్రీనివాస్ కాసుల వెంకన్న గౌడ్ కొండూరు భాస్కర్ గౌడ్ బద్ధం సంజీవరెడ్డి చిలుగురి సత్తిరెడ్డి చెరుకు శివయ్య కొండూరు సాయి గౌడ్ బత్తిని పాండు బత్తిని వరుణ్ మైసొల్ల ప్రవీణ్ సంబంధిత అధికారులు రైతులు పేద ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 27న జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ 25వ వసంతాల వేడుకల బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంఆర్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై 25వ వసంతాల వేడుకల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బహిరంగ సభ వాల్ పోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శనాలల అంజయ్య, పొన్నాల వెంకటేశ్వర్లు, చిప్పలపల్లి మహేంద్రనాథ్, పూపపల్లి జనార్ధన్‌రెడ్డి, సత్యంగౌడ్, టౌన్ అధ్యక్షులు దేవగిరి, మాజీ సర్పంచ్ ఇటికాల కుమారస్వామి, మందుల కిరణ్, గూడెపు నరేష్, పయ్యావుల రమేష్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ఈ నెల 27న వరంగల్‌లో జరిగే



టిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా ప్రజలు తరలి రావాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు యుగంధర్‌రావు పిలుపునిచ్చారు. మాజీ ఎంపిపి మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పార్టీ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలు సభాస్థలికి సకాలంలో చేరుకునే విధంగా త్వరగా బయలుదేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, మట్టిపెల్లి శ్రీశైలం, దొంగరి శ్రీనివాస్, గుండగాని దుర్గయ్య, గౌడిచర్ల సత్యనారాయణ, గోపగాని శ్రీనివాస్, గాజుల యాదగిరితో పాటు అన్ని గ్రామాల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి ఎండల తీవ్రతతో వడదెబ్బ తీవ్రతను నివారణకు పలు సూచనలు సలహాలు ఇచారు. వివిధ గ్రామాలలో జరుగుతున్న చిన్నపిల్లల వ్యాక్సిన్ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం జరిపి స్టాఫ్ కు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల విధి, విధానాలపై మరొకసారి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రవంతి, హెచ్ఇఓలు చంద్రశేఖర్ రాజు, శ్రీనివాసులు, పీహెచ్ఎన్ శశిరేఖ, సూపర్వైజర్ జానకమ్మ, ఎంఎల్ హెచ్ పీలు, ఓపి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు అండగా నిలవాలని ఇంకా రైతులను మిల్లర్స్ ఇబ్బందులు పెడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు అలాగే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆయన రైతులకు సూచించారు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని తార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఓపి ఎంఎస్‌లో నమోదు చేస్తూ తక్షణమే తరలించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు అదేవిధంగా అకాల వర్షాలు ఉన్నందున రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు కలెక్టర్ వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులు ఉన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ విద్యా, కవిత విద్యార్థుల ప్రతిభ



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన పరీక్ష ఫలితాల్లో కోదాడ పట్టణంలోని శ్రీవిద్య, కవితా కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించారు.ఎంపీసీ విభాగంలో ఎం.గాయత్రి 1000 మార్కులకు గాను 992 మార్కులు, వై ప్రహర్షిని 991 మార్కులు, సిహెచ్ కావ్య 990 మార్కులు, శీలం శ్రావ్య 990 మార్కులు సాధించినట్లు కళాశాల నిర్వహకులు తెలిపారు. బైపీసీ విభాగంలో కే.సౌమ్య 980 మార్కులు సాధించారని, జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో వైష్ణవి 465 మార్కులు,ఎస్కే సైఫా 464 మార్కులు, డి.నరేందర్ 463 మార్కులు, బి.జాహ్నవి 462 మార్కులు సాధించారని శ్రీవిద్య కాలేజీ ప్రిన్సిపాల్ కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు, కవితా కాలేజీ ప్రిన్సిపల్ గద్దె రఘు, కరస్పాండెంట్ మాదాల శ్రీధర్‌లు వెల్లడించారు. కళాశాలలో ఉత్తమమైన బోధనతోనే ఈ విజయం సాధించామని వారు పేర్కొన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విజేతలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండలంలోని పాఠశాలలకు వంట సామాగ్రి అందజేత

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు సోమవారం వంట పాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్ మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ వడ్డేపల్లి సరిత, సిసిఓ మేకల వరలక్ష్మి, సిఆర్పిఎస్ మేడి ప్రవళిక, గుడిపాటి జాన్, రంగరాజు జయకాంత్ ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలి

## – మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి




భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో భువనగిరి మండలశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన జరగబోయే ఛలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యడానికి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో పాల్గొన్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భువనగిరి నియోజకవర్గం నుండి దాదాపు పది నుండి 12,000 మంది సభకు తీసుకెళ్లాలని దానికి సంబంధించిన ఏర్పాట్ల కోసమే ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు వచ్చే ప్రజలు ప్రతి బస్సులో ఎంతమంది ఉన్నారు వారి పేర్లతో నోట్ చేసుకొని సభ ప్రాంగణానికి ముందుగా చేరుకోవడానికి ప్రయత్నించాలని, సభకు వెళ్లే రోజు ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి సభకు బయలుదేరాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ 420 హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తి చేయలేదని కెసిఆర్ ఉన్నప్పుడే రాష్ట్ర ప్రజలు, రైతులు సంతోషంగా ఉన్నారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సంవత్సర కాలంలోనే వ్యతిరేకత వచ్చింది. ప్రజలంతా మళ్ళీ సీఎం గా కేసీఆర్‌ని చూడాలనుకుంటున్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కెసిఆర్ సీఎం అవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ జెడ్పిటిసి సుబ్బూరి బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీలు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, కేశవపట్నం రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, బల్మూరి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్, ర్యాకల శ్రీనివాస్, బత్కా అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతుల నాయక్, మాజీ జెడ్పిటిసి సందేల సుధాకర్, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు,సిల్వేరు యేసు కంకల కిష్టయ్య జమ్ముల రమేష్ గౌరారం నరేష్ ఎనబోయిన సత్యనారాయణ నర్రా చంద్రశేఖర్ మాజీ సర్పంచ్లు కటిక జంగయ్య, చిన్నం మల్లికార్జున్, బొమ్మరపు సురేష్, పడాల వెంకటేష్, కడమంచి ప్రభాకర్, కస్తూరి శ్రీశైలం, ఈర్ల కృష్ణ, మద్ది బుచ్చిరెడ్డి, పురుషోతు రెడ్డి నాయక్, మంజు నాయక్, మాజీ ఎంపీటీసీలు సామల వెంకటేష్, రాసాల మల్లేష్ యాదవ్, బుక్క కొండల్ రెడ్డి, ఉడుత ఆంజనేయులు యాదవ్, అనుమగంటి వెంకటేష్, నోముల మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు మూలే నాగేంద్ర బాబు, బిఆర్అస్ పార్టీ నాయకులు రాసాల శేఖర్, కొండూరు సత్యనారాయణ గౌడ్, శెట్టి శ్రీకాంత్, బొట్టు మల్లేశం, పైళ్ల దేవేందర్ రెడ్డి, ఉడుత రామచందర్, నరసింహ,పాశం మహేష్, నరసింహ గౌడ్ పల్లెర్ల జహంగీర్ మరియు రేపాక యాదగిరి, పల మహేష్ గౌడ్, నల్లమాస అశోక్, నర్ర చంద్రశేఖర్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అంగన్వాడి కేంద్రంలో

# బాల్య సంరక్షణ, విద్యా దినోత్సవం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారము బాల్య సంరక్షణ మరియు విద్యా దినోత్సవాన్ని పిల్లల తల్లిదండ్రులతో టీచర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల యొక్క ఆక్టివిటీస్‌ని వారి తల్లిదండ్రులకు చూపించారు. ప్రాథమిక పాఠశాలకు వెళ్లే ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డేను ఏర్పాటుచేసి వారి ప్రతిభకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత, నలిని, విఓ మస్నం అనురాధ, ఎంపిహెచ్ఏ అనురాధ, ఆశా కార్యకర్త పద్మ, మంగ, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి నూతన డైరెక్టర్ అబ్దుల్ ఖాదర్‌కు ఘన సన్మానం

- పెండింగ్‌లో ఉన్న జలమండలి ఫైనాన్స్ అకౌంట్స్ ఉద్యోగుల పదోన్నతులు కల్పించండి
- ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నూతనంగా నియమితులైన జలమండలి డైరెక్టర్ (పర్సనల్ అడ్మినిస్ట్రేషన్) అబ్దుల్ ఖాదర్ కు హైదరాబాద్ లో మంగళవారం జలమండలి ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి, అధ్యక్షులు కె. రమణ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్ష్యులు ఎల్. ప్రభాకర్ రెడ్డి, పి. జనార్దన్, అసోసియేట్ అధ్యక్షులు గుల్జార్ అహ్మద్, కె. కమాలాశ్రీ, బి. భీం సింగ్, బి. నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి ఏ. సావీర్ కుమార్, సంయుక్త కార్యదర్శులు ఏ. నవీన్, సిహెచ్. శంకరయ్య, కోశాధికారి బి. సాయి చరణ్ తదితరులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఫైనాన్స్ విభాగంలో ఆఫీసర్, సీనియర్ ఆఫీసర్, డిజిఎం, జీఎం ఉద్యోగుల పదోన్నతులు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్నాయని, చాలామంది ఉద్యోగులు పదోన్నతులు పొందకుండానే ఉద్యోగవిరమణ చేసారని, దింతో వారు నష్టపోయారని మొగుళ్ల రాజిరెడ్డి నూతన డైరెక్టర్ అబ్దుల్ ఖాదర్ దృష్టికి తీసుకెళ్లారు. జలమండలి ఫైనాన్స్ అకౌంట్స్ సిబ్బంది పోస్టుల అప్గ్రేడేషన్ను వేగవంతం చేసి, ఉద్యోగులకు అన్యాయం జరగకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేసారు. వీలైనంత త్వరగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తామని అబ్దుల్ ఖాదర్ హామీ ఇచ్చారని మొగుళ్ల రాజిరెడ్డి తెలిపారు.

## గ్రీన్ ఇండియాతో కలిసి ప్రపంచ భూమి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన, మెడికవర్ హాస్పిటల్స్

డిఫారెస్టేషన్ నుంచి రీఫారెస్టేషన్, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా ముందడుగు



హైదరాబాద్,మేజర్ న్యూస్: ప్రపంచ భూమి దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ హాస్పిటల్స్ పర్యావరణ సంరక్షణ పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా డిఫారెస్టేషన్ నుంచి రీఫారెస్టేషన్ వరకు – సాంప్రదాయ పద్ధతుల నుంచి డిజిటల్ మార్గాల్లోకి అనే ధ్యేయంతో ఓ సమగ్ర గ్రీన్ ఇనిషియేటివ్ను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్స్ హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటి, వాటిని స్వయంగా సంరక్షించేందుకు ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ విక్రమ్ కిషోర్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ శశిధర్ తదితర సీనియర్ కన్సల్టెంట్లు ఇందులో పాల్గొన్నారు. ఇక పర్యావరణ పరిరక్షణ దిశగా మెడికవర్ హాస్పిటల్స్ డిజిటల్ టెక్నాలజీని కూడా వినియోగిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తొలి పేపర్లెస్ హెల్త్కేర్ వ్యవస్థను అందిస్తున్న ఆసుపత్రులలో మెడికవర్ హాస్పిటల్స్ ముందంజ లో ఉంది. డిజిటల్ పేషెంట్ రికార్డులు, ఇ–ప్రిస్క్రిప్షన్లు, గ్రీన్ అడ్మినిస్ట్రేటివ్ పద్ధతులతో కాగిత వినియోగాన్ని తగ్గిస్తూ, ఆపరేషనల్ స్థాయిలో సుస్థిరతను సాధిస్తోంది. భూమి మానవులకే కాదు లక్షలాది జంతువులకి మొక్కలకు నిలయం. కానీ మానవులు తమ అవసరాలకి అనుగుణంగా భూమికి అనేక రకాలుగా హానిని కలిగిస్తున్నారు. దానివల్ల వరదలు, వాతావరణ మార్పులు, కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ వంటి అనేక సమస్యలు దారితీసుతున్నాయి. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ భూమిని కాపాడే ప్రయత్నం చిన్న చిన్న నిబద్ధతతో కూడిన చర్యల తో మొదలవుతుంది. మొక్కలు నాటడం, టెక్నాలజీ వినియోగించడం ద్వారా ఆరోగ్యవంత మైన భూమిని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు మేము కృషి చేస్తున్నామన్నారు. గ్రీన్ ఇండియా ఫౌండర్ సంతోష్ మాట్లాడుతూ, డిఫారెస్టేషన్ సమస్యల నుంచి రీఫారెస్టేషన్ చర్యలకు, పర్యావరణ పరిరక్షణకు టెక్నాలజీని కలువుకున్న మెడికవర్ హాస్పిటల్స్ మాదిరి మోడల్కు ప్రాచుర్యం అవసరం. ఇది నిజంగా ఒక బెన్మార్క్, అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ సతీష్, సిద్దిపేట ఇంచార్జ్ రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఇలాంటి సంస్థల పర్యావరణ నాయకత్వం గ్రామస్థాయిలో మార్పులకు నాంది పలుకుతుంది. మేము ఇలాంటి కార్యక్రమాలకు మద్దతుగా ఉండడం గర్వంగా భావిస్తున్నాము, అని పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ ఆరోగ్య పరిరక్షణలో ప్రామాణికతతో పాటు పర్యావరణ బాధ్యతను సమపాళ్లలో నిర్వర్తిస్తూ, ప్రతి ఒక్కరూ హరిత భవిష్యత్తు కోసం చురుకుగా పాల్గొనాలన్న సందేశాన్ని అందించారు.

# ఇంటర్ ఫలితాల్లో దీక్ష కళాశాల విద్యార్థుల జయకేతనం

- రాష్ట్ర స్థాయిలో ఫస్ట్, సెకండ్, మూడవ ర్యాంకులు సాధించిన దీక్ష విద్యార్థులు
- విద్యార్థులను అభినందించిన కళాశాల కరస్పాండెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు
- సాధారణ విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం దీక్షకే సాధ్యం : కళాశాల కరస్పాండెంట్ జి. రాజు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదు, కార్పోరేట్ కళాశాల కు ధీటుగా తాము సైతం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామంటు దీక్ష కళాశాల విధ్యార్థులు, ఆధ్యాపకుల అత్యుత్తమ శిక్షణ, పోత్బలం, ప్రోత్సాహంతో క్రమ శిక్షణతోకూడిన విద్యను అభ్యసిస్తు గత కొన్ని సంవత్సరాలుగా తమ సత్తా చాటుతున్నారు.. మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో దీక్ష జూనియర్ కళాశాల ఎల్‌బినగర్ విధ్యార్థులు మరో సారి తమ విజయదుంధిబి మోగించారు. దీక్ష కళాశాల విద్యార్థులు బైపిసి విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి తమ సత్తా చాటారు. ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో తమ దీక్ష కళాశాల బైపిసి విభాగంలో రాష్ట్ర స్తాయి మొదటి ర్యాంక్ బి. సహస్ర 440 మార్కులకు గాను 438, రెండవ ర్యాంక్ వి. వర్ధిని 437 మార్కులు కైవసం చేసుకున్నారని కళాశాల కరస్పాండెంట్ జి. రాజు తెలిపారు. జూనియర్ ఎంపిసి విభాగంలో ఏ. కార్తీక్ 470 మార్కులకు 467 మార్కులతో రాష్ట్ర మూడవ ర్యాంక్ సాధించారు. ఎస్ యశ్వంత్ 466 మార్కులతో రాష్ట్ర నాలుగవ ర్యాంక్‌లను సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో ఎస్ హర్షిత 993, జె అక్షయ 992, యంపిసి విభాగంలో డి. వినోస్న 990, మేఘన 989 మార్కులతో ఉత్తమ ర్యాంకులను సాధించారు. సాధారణ విధ్యార్థులను ర్యాంకర్లుగా తీర్చి దిద్దడం తమ కళాశాలకే సాధ్యమని మరోసారి ఈ ఫలితాలు రుజువు చేశాయని కళాశాల యాజమాన్యం తెలియజేసింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తు కళాశాల యాజమాన్యం నగదు బహుమతి అందజేసింది. అత్యుత్తమంగా స్టేట్ ర్యాంకులు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దిన కళాశాల ఆధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.




## జేఎన్టీయూలో డిజిటల్ ఫోటోగ్రఫీ శిక్షణ

హైదరాబాద్, మేజర్ న్యూస్: జేఎన్టీయూలో డిజిటల్ (ఫోటోగ్రఫీ) ప్రోగ్రాం కోర్స్ లో శిక్షణ పొందగోరే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్. హరీష్ కుమార్ తెలిపారు. కేవలం 25 సీట్లు గల ఈ కోర్సులో షార్ట్ టర్న్ సర్టిఫికెట్ మాసబ్ ట్యాంక్ జేఎన్టీయూ లో డిజిటల్ (ఫోటోగ్రఫీ) లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మే 4వ తేదీ నుండి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. ఔత్సాహితులైన అభ్యర్థులు మిగిలిన వివరాలకు ఎన్. హరీష్ 9966085246, ఆర్. శ్రీనివాస్ 7207309581 ఫోన్లను సంప్రదించాలని కోరారు.

## ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయి

- కలిసి పోరాడుదామంటే మద్దతిస్తాం
- ప్రధాన కార్యదర్శి కే రాజి రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కార్మికుల సమస్యలు ఐక్య పోరాటంతోనే పరిష్కారం అవుతాయని ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి అన్నారు. సోమవారం జరిగిన జేఏసీ సమావేశానికి ఎస్ డబ్ల్యూ యు, ఐ ఎన్ టి యు సి యూనియన్ తరవున కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి, జి.అబ్రహాం వైస్ చైర్మన్,ఎస్.సాయిరెడ్డి అడిషినల్ జనరల్ సెక్రటరి లు పాల్గొన్నారు. జేఏసీ 1, జేఏసీ 2 మరియు ఎస్ డబ్ల్యూ ఎఫ్ కలిసి ఐక్యంగా కలిసి పనిచేసినచో ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి బేషరతుగా మద్దతు ఇస్తామని ప్రకటించినట్లు తెలిపారు. ఒకవేళ ఐక్యత కానిచో ఏ ఒక్క జేఏసీ కి మద్దతు ఇవ్వకుండ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి ఈ సి గా కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామనీ తెలిపారు. జేఏసీ సమ్మెకు మద్దతు అడిగినందున సమ్మె అనివార్యమైనచో అప్పుడు మా యూనియన్ మద్దతు ఏ విధంగా ఇవ్వాలనో అప్పుడు నిర్ణయం ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలియచేయడం జరిగింది.

## మౌలాలి, మల్కాజిగిరిలో...
## మజ్జిగ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (ఎంఎస్ఎస్ ఓ) సహకారంతో కాంగ్రెస్ పార్టీ 138 మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో భరత్ నగర్ చౌరస్తాలో మజ్జిగ పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ వేసవి కాలం పూర్తి అయ్యేంత వరకూ పలు ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ చేయను న్నట్లు మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 138 మౌలాలి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెజ్జంకి సురేష్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వ హించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చరణ్, ప్రేమ్ కుమార్, మల్లేష్, జగధీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ జిత్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్ తదిత రులు పాల్గొన్నారు ★మల్కాజిగిరి ఆర్ కె నగర్ లో... మల్కాజిగిరి 140 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీడి సంపత్ కుమా ర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్ కె నగర్ సినీ పోలీస్ వద్ద పాదచారులకు, వాహనచోధకులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ఎండ బారిన పడకుండా ప్రయాణికుల దప్పిక తీర్చ డానికి చల్లటి మజ్జిగను పంపిణీ చేస్తున్నామ ని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రా వు ఆదేశాల మేరకు వేసవికాలం పూర్తి అయ్యేంత వరకూ ప్రతి రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కూడళ్ళలోబాటసారులకు చల్లని మజ్జిగను పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు వినోద్ యాద వ్, నాయకులు రవీంద్ర రెడ్డి, దొంతి శ్రీనివాస్, సంజయ్, అనిత,లక్ష్మి,మల్లేష్ గౌడ్,ఎగొండ చారి,రాజు,మురళి, అరుణ్,జగదీష్, ఇంతియాజ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఏపీ తెలంగాణలో సంతానోత్పత్తి రేటు పడిపోవడం కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రస్తుతం ఫెర్టిలిటీ రేటు అనేది సగటున ఒక మహిళకు ఎంత మంది పిల్లలు పుడుతున్నారు అనే వివరాలను అందిస్తుంది. ఈ గణాంకాలు వాస్తవానికి దేశంలో లేదా రాష్ట్రంలో జనాభా సంఖ్య పెరుగుతోందా, తగ్గుతోందా లేక ఎలాంటి మార్పులు లేకుండా కొనసాగుతోందా అనే అంశాలపై క్లారిటీ అందిస్తుంది. 2019-21 మధ్య కాలానికి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నిర్వహించిన సర్వే ప్రకారం దేశంలో సంతానోత్పత్తి రేటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1.7 వద్ద, తెలంగాణలో 1.8 వద్ద ఉన్నాయి. అయితే ఇవి జనాభా తగ్గుదలను నివారించే 2.1 రేటు కంటే తక్కువగా ఉండటం ఆందోళనలు కలిగిస్తోంది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా పరిస్థితులను గమనిస్తే సగటు సంతానోత్పత్తి రేటు ఏకంగా 2.0కి తగ్గింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితులు దేశ సగటు కంటే తక్కువగా ఉండటం ఇక్కడి కుటుంబాలు దృష్టి పెట్టాల్సిన అంశంగా మారింది. దీర్ఘకాలం పాటు సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉండటం దేశంలో వృద్ధాప్య జనాభా స్థానంలో వస్తున్న యువత సంఖ్యను తగ్గిస్తోంది. ప్రస్తుతం జపాన్ వంటి దేశాలు ఇదే తరహా పరిస్థితులను ఎదుర్కొంటూ ఆందోళనకు గురవుతున్నాయి. తక్కువ సంతానోత్పత్తి కారణంగా వృద్ధాప్యంలో ఉండే జనాభా సంఖ్య పెరగటం.. పనిచేసేందుకు అవసరమైన యువత తక్కువయ్యే సమస్యకు దారితీస్తుంది. దీంతో యువతపై వృద్ధాప్యంలో ఉండే కుటుంబ సభ్యుల బాధ్యతలను చూసుకోవటం ఆర్థికంగా ఒత్తిడిని, సమస్యలకు కారణమౌతుంది. ఇది దేశంలోని అన్ని రంగాల్లో అవసరమైన కార్మికుల కొరతను సృష్టించటంతో పాటు ఆరోగ్య రంగానికి భారీగా డిమాండ్ పెంచే ప్రమాదాన్ని కలిగి ఉంది. అయితే ప్రస్తుతం ఇంత దారుణంగా సంతానోత్పత్తి పడిపోవటానికి వెనుక ఏఏ కారణాలు ఉన్నాయనే విషయాన్ని నేటి కాలంలో కుటుంబాలు తప్పక తెలుసుకోవాల్సి ఉంది.

# గ్రేటర్ హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరాలతో పోటీ పడేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది

## అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొయినొద్దీన్, సీనియర్ నాయకుడు మస్తాన్‌రెడ్డిలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్: గ్రేటర్ హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరాలతో పోటీ పడేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొయినొద్దీన్, సీనియర్ నాయకుడు, కంటెస్టెడ్ ప్రెసిడెంట్ దేవరింటి మస్తాన్‌రెడ్డిలు చెప్పారు. డివిజన్ పరిధిలో గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సహకారంతో అల్లాపూర్ డివిజన్‌కు భారీగా నిధులు తీసుకొచ్చామని వెల్లడించారు. శ్రీవివేకానందనగర్‌లోని రోడ్ నెం.8,9,10,11లలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడిన మొయినొద్దీన్, మస్తాన్‌రెడ్డిలు తాము కోరిన వెంటనే జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించిన బండి రమేష్‌కు కాలనీ వాసుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకుడు రవి ముదిరాజ్, ధర్మారావు, చప్పిడి శ్రీనివాస్, పెండెం పవన్, ఆంజనేయులు, బొంత రవి, సతీష్‌రెడ్డి, సుబ్బయ్య చౌదరి, అన్వర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి రండి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వరంగల్ లో ఈ నెల 27 వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని స్థాని క ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపుని చ్చారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో 'చలో వరంగల్- బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్' ను ఆవిష్కరించా రు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...చలో వరంగల్ అంటూ పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అన్నారు. లక్షలాదిగా ప్రజలు తరలి వచ్చి బీఆర్ ఎస్ పార్టీ అధి నేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పాల్గొనే ఈ బహిరంగ సభను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు జేఏసీ వెంకన్న, భాగ్యనంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, వంశీ, సిలుములు కిరణ్ కుమార్, రాజశేఖర్, అజమ్, హేమంత్ పటేల్, ఢిల్లీ పరమేశ్, ఇసాక్, జియా తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ వేళ పార్టీలో సరికొత్త జోష్ నెలకొంది : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ రజతోత్సవ వేళ పార్టీలో సరికొత్త జోష్ నెలకొన్నదని, ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రతి బస్తీ, ప్రతి కాలనీ నుండి పెద్ద సంఖ్యలో సభకు తరలి రావాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పిలుపునిచ్చారు. మంగళవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 132 జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమావేశమాయ్యారు. ఈ సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షతపై స్వరాష్ట్ర సాధన ద్వారానే మన ప్రాంతం అభివృఎద్ధి చెందుతుందని భావించి కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అనతి కాలంలోనే అన్ని రంగాలలో అగ్రపథాన నిలిపిన మహోన్నత శక్తి, మన నాయకులు కేసీఆర్ ని అన్నారు. ఇంతటి ఘనచరిత్ర కలిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతీ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. రజతోత్సవ వేడుకలకు భారీ సంఖ్యలో బయల్దేరి వెళ్ళి మన ఐకమత్యాన్ని, క్రమశిక్షణను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్టియర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థిని



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ లెక్చరర్స్ కాలనీకి చెందిన మధు గోని అవంతిక (అంజలి) ఇంటర్ ఫస్టియర్ లో టాప్ మార్కులు సాధించింది. మాదాపూర్ శ్రీ చైతన్య సివిల్జిలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఆమెకు మంగళవారం వెలువడిన ఫలితాలలో 468 మార్కులు వచ్చాయి. దీంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు

హయత్ నగర్, మేజర్ న్యూస్ః హైదరాబాద్ నగరంలోని హయత్నగర్ పోలీస్ స్టేషన్కు చెందిన సీఐ పి.నాగరాజు గౌడ్, డ్రైవర్ ఏఆర్పీసీ రామకృఎష్ణ సేవా తత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళను చూసిన వెంటనే వారు తమ పెట్రోలింగ్ వాహనాన్ని అంబులెన్సా మార్చి, మానవత్వంతో స్పందించారు. ఆలస్యం చేయకుండా ఆమెను సమీప ఆసుపత్రికి అత్యవసర చికిత్స కోసం తీసుకెళ్లారు. ఈ ఘటనలో పోలీసుల వేగవంతమైన స్పందన ఒక జీవితాన్ని కాపాడింది. కేవలం విధిగా కాకుండా, మానవతా దృఎష్టితో స్పందించిన ఈ కార్యాచరణ ప్రజల్లో పోలీసులపై విశ్వాసాన్ని మరింతగా పెంచిందనే చెప్పాలి.

# తోబుట్టువుల అనుబంధం ఆవిష్కరించిన చిన్నారుల ఫ్యాషన్ ప్రదర్శన







ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కూకట్‌పల్లిలోని ఐడిఎల్ చెరువు సమీపంలో ఉన్న అశోక వన్ మాల్‌లో అశోక డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "సిబ్లింగ్స్ కిడ్స్ ఫ్యాషన్ వాక్" ఘన విజయం సాధించింది. ఆత్మవిశ్వాసంతో నడిచిన చిన్నారులు ఆకర్షణీయమైన వస్త్రాల్లో ప్రదర్శన ఇచ్చారు. తోబుట్టువుల మధ్య ఉన్న మమకారం, వారి ప్రదర్శనలో కనిపించిన సహజత్వం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం పిల్లల ప్రతిభను మెచ్చేలా, కుటుంబ బంధాలను మెరుపులా వెలిగించేలా సాగింది. తల్లిదండ్రులు ఉత్సాహంగా పిల్లలను ప్రోత్సహించారు. ఆనందం, నవ్వులు, సంబరాలతో మాల్ అంతటా పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఈ కార్యక్రమం అనుకూల వేదికగా నిలిచింది. రిలయన్స్ ట్రెండ్స్ సంస్థ ఫ్యాషన్ భాగస్వామిగా వ్యవహరిస్తూ పిల్లలకు ఆకర్షణీయమైన దుస్తులను అందించడమే కాకుండా, కుటుంబాలకు షరతులు లేని బహుమతి కూపన్లు కూడా అందించింది. మేక్ మై హోమ్, డెకాథ్లాన్ సంస్థలు భాగస్వాములుగా నిలిచి బహుమతులు అందించాయి. ప్రధాన బహుమతి రూ.10,000, మొదటి స్థానం రూ.8,000, రెండో స్థానం రూ.6,000గా ప్రకటించారు. వసంతకాల ఆఫర్ల విజేతలకు మేక్ మై హోమ్ సంస్థ నుండి హై బ్యాంగ్ వింగ్ చైర్, డెకాథ్లాన్ సంస్థ నుండి స్పోర్టీ సైకిల్ మరియు ప్రయాణ టెంట్ లను బహుమతులుగా అందించారు. అశోక డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. జైదీప్ రెడ్డి మాట్లాడుతూ, "కుటుంబాల మధ్య బంధాలను మరింత బలోపేతం చేయడమే మా లక్ష్యం. చిన్నారుల ప్రతిభను అందరికీ చూపించేందుకు ఈ కార్యక్రమం ఉత్తమమైన వేదికగా నిలిచింది. కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలందరికీ నా అభినందనలు, విజేతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు" అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులకు ప్రోత్సాహం లభించడమే కాకుండా, వారి కలలు సాకారం కావడానికి దోహదపడినట్టు నిర్వాహకులు తెలిపారు.

## పీఎం 10 పెరుగుదలతో నగర జీవితం ఉక్కిరి బిక్కిరి

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఆధునిక నగర నిర్మాణం, మెరుగవుతున్న ప్రజా రవాణా వ్యవస్థ ఉన్నప్పటికీ, గత నాలుగు సంవత్సరాలలో హైదరాబాద్ పియం10 కాలుష్యానికి సంబంధించి జాతీయ వాయు నాణ్యత ప్రమాణాలను చేరుకోవడంలో విఫలమైంది. రెస్పిరర్ లివింగ్ సైన్సెస్ సంస్థ, తమ అట్లాస్ ఎక్యూ వేదిక ఆధారంగా చేసిన తాజా నివేదిక ప్రకారం, 2021 నుంచి 2024 వరకు ప్రతి ఏడాది హైదరాబాద్ పియం10 సగటు స్థాయిలు 60 మైక్రోగ్రామ్ (యంసిజి) యంట అనే జాతీయ భద్రతా ప్రమాణాన్ని అధిగమించాయిఇతర కాలాల కంటే శుభ్రమైనదిగా భావించబడే వేసవి కాలంలో కూడా ఈ స్థాయిలు అధిగమించడమే ఈ విషయం తీవ్రతను సూచిస్తుంది.

నగరంలోని పీఎం 10 స్థాయిలు 2021లో 88.0 మైక్రోగ్రామ్ (యంసిజి) యంటగా నమోదవగా, 2022లో 69.0 మైక్రోగ్రామ్ యంసిజి/యంటకి తగ్గాయి, కానీ 2023లో మళ్ళీ 85.3 యంసిజి/యంట కి పెరిగాయి మరియు 2024లో 75.8 యంసిజి/యంట గా నమోదయ్యాయి. ఈ మార్పులు స్థిరమైన మెరుగుదల కాకుండా అస్థిరతను సూచిస్తున్నాయి. ఈ నాలుగేళ్ల కాలంలో ఏ ఒక్క సంవత్సరంలోనూ పియం10 స్థాయిలు అనుమతించబడిన భద్రతా పరిమితుల్లో ఉండలేదు. స్టేషన్ స్థాయిలో చూసినప్పుడు, కోకాపేట ప్రాంతంలో పియం 10 స్థాయి 2022లో 50.4 యంసిజి/యంట నుండి 2024లో 84.8 యంసిజి/యంటకి పెరిగింది. బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా, నాచారం, రామచంద్రాపురం, మరియు ఇక్రిసాట్ పటాంచెరు లాంటి ప్రదేశాలు సాధారణంగా 80%-%110 యంసిజి /యంట మధ్యలో స్థిరంగా ఉండే అధిక స్థాయిలను నివేదించాయి. సోమాజీగూడ, ఈసీఐఎల్-కాప్రా వంటి నగర కేంద్రాల్లో కూడా, ట్రాఫిక్ మరియు ప్లానింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మెరుగుదల ఉన్నప్పటికీ, పియం10 స్థాయిలు భద్రతా పరిమితుల మించినవే."ఉత్తర భారతదేశం కంటే హైదరాబాద్ లో ఈ సంఖ్యలు తక్కువగా ఉండొచ్చు కానీ, అవి భద్రతగా చెప్పుకోవలసినవి కావు," అని రెస్పిరర్ లివింగ్ సైన్సెస్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ రోనక్ సుటారియా అన్నారు. "ఇక్కడ పియం 10 కాలుష్యం ఒక మౌలిక సమస్యగా మారిందిఇది తాత్కాలికం కాదు. ఇది వాణిజ్య, నివాస మరియు నగర పరిసర ప్రాంతాలన్నింటినీ ప్రభావితం చేస్తోంది."హైదరాబాద్ లోని పియం10 భారం ప్రధానంగా నిర్మాణ కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల వల్ల వచ్చే నియంత్రణలేని ధూళి, ట్రాఫిక్ రద్దీ, మరియు నగర పరిధిలోని పారిశ్రామిక ఉత్సర్గల వల్ల ఏర్పడుతోంది. నివేదికలో ధూళి నియంత్రణ విధానాల అమలు, వాయు నాణ్యత మానిటరింగ్ విస్తరణ, మరియు నగర ప్రణాళికల్లో శ్వాసయోగ్య గాలిని ప్రాథమిక లక్ష్యంగా చేర్చడం వంటి చర్యలు సూచించబడ్డాయి.

# జగిని వారి “చలివేంద్రం“ ప్రారంభం





నల్గొండ, మేజర్‌న్యూస్ : శ్రీ జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్య శాల సంయుక్తగా నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని మంగళవారం హెడ్ క్వార్టర్ ముందు అడిషనల్ ఎస్పీ రమేష్ ప్రారంభించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతు జగిని వెంకన్న సామాజిక సేవల పట్ల, మా ఆఫీస్ ప్రాంగణం లో విజిటర్స్ కూర్చోవటానికి బెంచీలు ఏర్పాటు చేయటం, ట్రాఫిక్ నియంత్రణ కొరకు రోడ్డు బ్యారికెట్స్ కూడా ఏర్పాటు వారి సేవల గురించి హర్షం వ్యక్తపరుస్తు అభినందనించారు. జగిని టెక్స్టైల్స్ అధినేత వెంకన్న మాట్లాడుతు గత పదమూడు సంవత్సరాలనుండి పట్టణ ప్రధాన కూడళ్ళ లో పదకొండు చలివేంద్రంలు నిర్వహిస్తున్నమని, ఇతర సామాజిక సేవలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. మా జగిని దంత వైద్య శాల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తునమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ సైదులు, ఆర్ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది, రవి, వెంకన్న, జంగయ్య పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందించాలి

## రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు గురజ రామచంద్రం




మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు గురిజ రామచంద్రం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రైతాంగం పండించిన వరి ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని కోరారు. అకాల వర్షాల కారణంగా రైతులు పండించిన పంటలు నేలపాలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వడగల్లు అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత కల్లోలాలను సృష్టించేందుకు పాటుపడుతుందని అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు సవరించడమే అందుకు నిదర్శనమని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం అధిక నిధులు కేటాయించాలని ఇంటి స్థలాలు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. బి.లాలు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పార్ వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ జడ్పిటిసి గోస్కొండ లింగయ్య, మండల సహాయ కార్యదర్శి మందుల పాండు, సింగిల్ విండో డైరెక్టర్, మాజీ సర్పంచ్ ఉప్పునూతల రమేష్, బిసి హక్కుల సాధన సమితి నాయకులు ఈదులకంటి కైలాస్, ఎండీ జానీ, కాగితం వెంకన్న, దుబ్బ వెంకన్న, కృష్ణయ్య, ఎల్లయ్య, శంకర్, లింగస్వామి, దయాకర్ మందకృష్ణ సత్యనారాయణ పాల్గొన్నారు.

### బొత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో

# అట్టహాసంగా సాంస్కృతిక కార్యక్రమాలు





దామరచర్ల, మేజర్‌న్యూస్ : వార్షిక దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు దామరచర్ల మండల పరిధిలోని బుట్టలపాల ఆదర్శ పాఠశాలలో అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యా విద్యార్థులకు చక్కని నిత్య ప్రదర్శనలు ఆత్మ రక్షణ కోసం కరాటే కావాలన్న ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు చిన్న వయసు నుంచి క్రమశిక్షణను పాటించాలని జీవితంలో ఎప్పటికీ విలువలను మర్చిపోవద్దని నైతిక విలువలను ఆచరిస్తూ చదువుల్లో ఆటల్లో పాటలు రాణించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి మాట్లాడుతూ ఆటపాటలతో చురుకుగా ఉన్నవారు చదువుల్లో కూడా రాణించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తల పాలెం ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లావూరి నాగలక్ష్మి, ఆయాజ్, భాస్కర్, రాజు, రాము, శ్రీను, బాబ్లీ,హుస్సేన్,ప్రసాద్, సమీనా, శ్రావణ్, రాంబాబు, సతీష్, రహీం, లక్ష్మణ్, అనిత, యాదగిరి, సఫీనా, రవికాంత్, విద్యాసాగర్, కవిత, దుర్గా, లలిత తదితరులు పాల్గొన్నారు.

# నేరడుగొమ్ము ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం

నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందని ఎంఈఓ ఒంటెపాక రఘు అన్నారు.పోటీ పరీక్షల్లోప్రభుత్వ పాఠశాల విద్యార్థులే రాణిస్తున్నారని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తులా శ్రీనివాసులు చెప్పారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు పాటలతో అలరించారు. పాఠశాలలో ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాలను అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గడ్డం మౌనిక, ఉపాధ్యాయులు ఇంతియాజ్,కల్పన,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పులికంటి అరుణ సుధాకర్, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికాచార్యులు, అర్చకులు ఆరుట్ల అనిల్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయం భూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

# రోడ్డుకు ఇరువైపుల ఇటుక బట్టీలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ అనుమతులను తీసుకోకుండా, తమ ఇష్టా రాజ్యముగా మోత్కూర్ రోడ్డులో కాటేపల్లి ముస్తాలపల్లి మధ్య ప్రధాన రహదారికి విరువైపులా ఇటుక బట్టీల కోసం మట్టిని తరలించడం జరుగుతుంది. వ్యవసాయ భూములలో ఇటుక బట్టీలను ఏర్పాటు చేయాలి అంటే, ముందుగా రెవెన్యూ, గనులు, విద్యుత్, కార్మిక శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. గ్రామ పంచాయతీల నుంచి ఎన్ఓసీలు తీసుకోవాలి. పంచాయితీ పరిధిలోని రెవెన్యూ శాఖ అనుమతి కూడా తీసుకోవాలి. జిల్లాలోని కాలుష్య నియంత్రణ అధికారి నుంచి అనుమతి పొందాలి. వ్యవసాయ భూములలో వ్యవసాయేతర పనులకు వినియోగిస్తున్నందుకు నాలా సుంకాన్ని రెవెన్యూకు చెల్లించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఈ ఇటుక బట్టీలను ప్రధాన రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేయడం వలన శీతాకాలంలో పొగ మంచుతోపాటు ఇటుక బట్టీల నుంచి వచ్చే దట్టమైన పొగ వల్ల రహదారులు కనిపించక అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. అధికారులు స్పందించి రహదానికి దూరంగా ఏర్పాటు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రోడ్డు భద్రతా ప్రతి ఒక్కరి బాధ్యత

## సిఐ కే.నాగరాజు

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామంలో మంగళవారం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ శంద్ర పవార్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిట్యాల పోలీస్ శాఖ అధ్వర్యంలో గ్రామంలోని ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ కే నాగరాజు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాలు జరగకుండా రోడ్డు నియమాలను పాటిస్తూ తమ యొక్క బాధ్యతను నిర్వహిస్తూ ఉంటే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఏస్ఐ ఎన్.ధర్మ, చిట్యాల పిఏసిఎస్ మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, ప్రమోద సాహితీ సంస్థ సభ్యులు నర్రా బిక్షం రెడ్డి, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.